10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

బుధవారం 25 డిసెంబర్ 2024 పేజీలు 8



కుత్బుల్లాపూర్ డిప్యూటీ తహశీల్దార్‌కి ఫిర్యాదు చేస్తున్న ఆకుల సతీష్..



2018లో సిఎంఆర్ స్కూల్ నిర్మాణ సమయంలో తీసిన ఫోటో.. జాగీరుదారుల భవనం శిథిలమైనది చూడవచ్చు..

# మల్లన్నా..! జాగీరుదారుల 'జాగే'దన్నా

## పాలు అమ్మిండు..! పూలు అమ్మిండు..!సూరారంలో జాగీరుదారుల స్థలం కబ్జా చేసిండు..?

- సూరారం సర్వే నెంబర్ 167 అండ్ 166 ప్రభుత్వ భూమి కబ్జాలపై ఆకుల సతీష్ ఫిర్యాదు..
- 2018లో సర్వే నెం.167 ప్రభుత్వ భూమిలో రెవెన్యూ అధికారుల హెచ్చరిక బోర్డు ఏర్పాటు..
- అప్పటి 'వీఆర్‌వో' రజనీకాంత్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది హెచ్చరిక బోర్డు..
- సర్వే నెంబర్ 167లో 1950 నాటి జాగీరుదారుల బంగ్లా ఉన్నట్లు ఆధారాలు..
- సర్వే నెంబర్ 166 లో 00-07 గుంటలు పక్కనే మరో బిల్డర్ ఆక్రమించి అపార్ట్‌మెంట్‌ల నిర్మాణం..
- నాది ఏమి తప్పులేదు అధ్యక్ష.. అసెంబ్లీలో మాజీ మంత్రి మల్లారెడ్డి నటనా చాతుర్యం..
- సూరారం సియంఆర్ స్కూల్ ఆవరణలో బస్సుల పార్ కింగ్ కోసం ప్రభుత్వ స్థలం 33 గుం. కబ్జా..
- మల్లారెడ్డి కబ్జాలపై ఆకుల సతీష్ మంగళవారం కుత్బుల్లాపూర్ డిప్యూటీ తహశీల్దార్‌కి ఫిర్యాదు..
- తనను 'హైడ్రా' ఇబ్బంది పెడుతుందని అసెంబ్లీలో మల్లారెడ్డి మొసలి కన్నీళ్ళు అంటూ సతీష్ ఎద్దేవా..
- మల్లారెడ్డిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్..

-2లో



సర్వే నెంబర్ 167లో 33 గుంటల ప్రభుత్వ భూమిలో 1950 నాటి భవనం ఆధారాలు..2018..ఫైల్‌ఫోటో

చెరువులు, గొలుసుకట్టు కాలువలు, ప్రభుత్వ భూములను, విద్యాసంస్థల పేరుతో.. రూ.కోట్లు విలువచేసే ప్రభుత్వ ఆస్తులను అత్యంత సులభంగా ఆక్రమించుకుని అక్రమ నిర్మాణాలు చేపట్టిన..! మాజీ మంత్రి మల్లారెడ్డి అసెంబ్లీలో మొసలి కన్నీళ్ళతో తన నటనా చాతుర్యాన్ని ప్రదర్శిస్తున్నారని ఆకుల సతీష్ ఎద్దేవా చేశారు.. సూరారం సీఎంఆర్ సీబిఎస్ పాఠశాల ముందు ఖాళీగా ఉన్న ("1950 నాటి జాగీరుదారుల పురాతన భవనం 2018 వరకు ఆనవాళ్ళు ఉన్నాయి..) సర్వే నెంబర్ 167 ప్రభుత్వ భూమి 33 గుంటల స్థలాన్ని కబ్జాచేసి, స్కూల్ బస్సులకి పార్కింగ్, ప్లే గ్రౌండ్, ఏర్పాటు చేసుకుని దర్జాగా అనుభవిస్తున్న మల్లారెడ్డి కబ్జాపై మంగళవారం ఆకుల సతీష్ రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు అనంతరం పత్రికా సమావేశంలో వివరాలు ఆధారాలతో వెల్లడించారు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 24:

# అదానీ చేసుకున్న ఒప్పందాలను వెంటనే రద్దు చేయలేం..



- అదానీ పెట్టుబడులపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- పెట్టుబడులను ఒక్క సంతకంతో రద్దు చేయలేమన్న సీఎం
- చైనా 2 వేల కిలోమీటర్ల భారత్ భూభాగాన్ని ఆక్రమించిందన్న సీఎం
- మణిపూర్‌లో అంతర్యుద్ధం కొనసాగుతోందన్న రేవంత్ రెడ్డి

-7 లో

# వారు పడుతున్న ఇబ్బందిని రేవంత్ రెడ్డి, నేను గమనిస్తున్నాం

- సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జెడ్పీటీసీల బిల్లులను విడుదల చేయాలనుకుంటున్నామని వెల్లడి
- పెండింగ్ నిధులపై బీఆర్ఎస్ నేతలు ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదని వ్యాఖ్య
- రూ.10 లక్షల లోపు ఉన్న వాటిని తొలుత విడుదల చేయాలనుకుంటున్నట్లు వెల్లడి



-7 లో

# మల్లన్నా..! జాగీరుదారుల 'జాగే'దన్నా..?





సర్వే నెంబర్ 167 ప్రభుత్వ భూమిలో సిఎంఆర్ స్కూల్‌కి వినియోగం..






2018లో అప్పటి విఆర్‌వో రజనీకాంత్ ఆధ్వర్యంలో రెవెన్యూ హెచ్చరిక బోర్డు..




ధరణీలో సర్వే నెం.166, 167,

- మొదటి పేజి తరువాయి

మాజీ మంత్రి మల్లారెడ్డి భూ కబ్జాలపై రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు.. మేడ్చల్ ఎమ్మెల్యే అసెంబ్లీలో హైడ్రా ఇబ్బంది పెడుతుంది అంటూ, మొసలి కన్నీళ్ళు పెడుతూ, తన నటనా చాతుర్యాన్ని అసెంబ్లీలో ప్రదర్శిస్తూ..! నేను కబ్జాలు చేయలేదని చెప్పడంపై ఆకుల సతీష్ తీవ్రంగా స్పందించారు.. మల్లారెడ్డికి కౌంటర్ ఇచ్చారు..! మీరు మీ సిఎంఆర్ స్కూల్లో కలుపుకున్న "ఆ జాగీరుదారుల" భూమి ఆక్రమణ సంగతేంటి అంటూ సూటిగా ప్రశ్నించారు.. సర్వే నెంబర్ 167లో 1950 నాటి "జాగీరుదారుల" విశ్రాంతి భవనం 33 గంటల స్థలంలో ఉన్నట్లు 2018లో తీసిన ఫోటోలలో స్పష్టంగా కనిపిస్తుంది.. సిఎంఆర్ సీబిఎస్ పాఠశాల నిర్మాణ సమయంలో, సదరు జాగీరుదారుల స్థలాన్ని స్కూల్ ఆవరణలో కలుపుకుని కబ్జా యత్నాన్ని రెవెన్యూ అధికారులు అడ్డుకుని 2018 లోనే రెవెన్యూ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.. సర్వే నెంబర్ 166 లో ఉన్న 07-00 గుంటలు ప్రభుత్వ భూమిని పక్కనే మరో నిర్మాణ సంస్థ ఆక్రమించి అపార్ట్‌మెంట్ నిర్మించింది..

## జాగీరుదారుల స్థలంలో స్కూల్ బస్సుల పార్కింగ్, ప్లే గ్రౌండ్..

కుత్బుల్లాపూర్ మండలం సూరారం గ్రామంలోని సిఎంఆర్ స్కూల్ ఆవరణంలో ఉన్న, సుమారు రూ.10 కోట్లు విలువైన ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని, చిన్న చిన్న నిర్మాణాలు, బస్సు పార్కింగ్, ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేసుకునిహపొడుకుంటున్న మాజీ మంత్రి ప్రస్తుత మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమి కాపాడాలని కుత్బుల్లాపూర్ డిప్యూటీ తహశీల్దార్‌కి పూర్తి ఆధారంతో మంగళవారం ఫిర్యాదు చేశారు.. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూహొమేడ్చల్ టీఆర్ఎస్ ఎమ్మెల్యే సీహెచ్ మల్లారెడ్డికి సంబంధించిన సిఎంఆర్ సిబిఎస్ స్కూల్ (Aff:3630148) యొక్క గ్రౌండ్,అక్రమ షెడ్ల నిర్మాణం, ప్లే గ్రౌండ్‌లో సర్వేనెంబర్ 166, 168 సంబంధించిన దాదాపు ఎకరం పైచిలుకు ప్రభుత్వ భూమి 2017 కు ముందే, ఆక్రమించుకొని వినియోగించుకోవడంపై..! అప్పటి కుత్బుల్లాపూర్ ఎమ్మార్వో జిల్లా కలెక్టర్‌కి లెటర్ రాశారని తెలిపారు..

## 2017లోనే రెవెన్యూ నోటీసులు..

ప్రభుత్వ భూమిని అనుమతులు లేకుండా, ఆక్రమించుకొని వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,ఆనాడే నోటీసు (Ref.no B/121/2017 dt 17-1-2017) జారీ చేసినప్పటికీ..! యథేచ్ఛగా కబ్జా చేసుకొని బస్సులు పార్కింగ్ చేసుకోవడమే గాక..! ప్లేగ్రౌండ్ ఏర్పాటు చేసి సంబంధిత ప్రభుత్వ స్థలాన్ని (జాగీరుదారుల భూమి) స్కూల్ అవసరాల కోసం వాడుకుంటున్నా..! కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.. స్కూల్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించుకోవడం వల్ల సర్వే నెంబర్ 166, 168 ప్రభుత్వ భూమి తన సొంత ఆస్తి లాగా వాడుకోవడం విశేషం..! సదరు ప్రభుత్వ భూమి ప్రజలు ఎవరు కూడా వినియోగించుకోవడానికి అవకాశం లేకుండా ఉందని ఆరోపించారు.. ఈ విధంగా ఎకరం ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకుని తన సిఎంఆర్ స్కూల్ అవసరాలకు ఎలాంటి రెవెన్యూ అనుమతులు లేకుండా వినియోగించుకోవడంపై తక్షణమే ప్రభుత్వ స్థలాన్ని స్వాధీన పరచుకుని, అక్రమంగా వినియోగించుకుంటున్న సీఎంఆర్ విద్యా సంస్థల అధినేత టిఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పై ల్యాండ్ గ్రాబ్బింగ్ ఆక్ట్ 1982 కిందహొక్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు.. ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకొని హెచ్చరిక బోర్డు పెట్టాలని డిమాండ్ చేశారు.. ప్రభుత్వ స్థలానికి చుట్టూ ఫెన్సింగ్ వేసి పరిరక్షించదని కోరారు.. ఈ కార్యక్రమంలో నల్ల జయశంకర్, చందు, శ్రీనివాస్ గౌడ్, అరుణ్ రావు తదితరుల పాల్గొన్నారు.



మల్లంపేట్ కేవిఆర్ వ్యాలీలో విద్యుత్ షాక్‌తో మృతిచెందిన గుర్తుతెలియని వ్యక్తి..

- మల్లంపేట్ కేవిఆర్ లేఅవుట్‌లో ఓ కాంగ్రెస్ నేత తండ్రి జ్ఞాపకార్థం అక్రమంగా నిర్మిస్తున్న కమాన్..
- కమాన్ పైనే విద్యుత్ షాక్‌కి గురై మృతి చెందిన ఘటనలో కార్మికుడిగా భావిస్తున్న స్థానికులు..
- పోలీసుల విచారణలో తమ కార్మికుడు కాదని, సంబంధిత మేస్త్రీ చెప్పినట్లు పోలీసుల వెల్లడి..
- మృతుని బంధువుల ఫిర్యాదు కోసం 24 గంటలు వేచి చూసిన దుండిగల్ పోలీసులు..
- కేసును సుమోటోగా తీసుకున్న దుండిగల్ పోలీసులు కేసునమోదు..



# విద్యుత్ షాక్‌తో.. గుర్తు తెలియని వ్యక్తి మృతి..

## సుమోటోగా కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న దుండిగల్ పోలీసులు..



విద్యుత్ వైర్లకింద నిర్మాణంలో ఉన్న కమాన్‌పై పడి ఉన్న మృతదేహాన్ని దించుతున్న దృశ్యం..

**దుండిగల్, పెన్ పవర్, డిసెంబర్ 24:** దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధి లోని మల్లంపేట్ కేవిఆర్ వ్యాలీ లేఅవుట్‌లో ఓ రాజకీయ నాయకుడి తండ్రి జ్ఞాపకార్థం నిర్మిస్తున్న అక్రమ కమాన్ నిర్మాణంలో విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతిచెందిన విషయంలో భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి.. స్థానికులు కమాన్ నిర్మాణానికి వచ్చిన భవన నిర్మాణ కార్మికుడిగా ఆరోపిస్తుండగా..! దుండిగల్ పోలీసులు మాత్రం గుర్తుతెలియని వ్యక్తిగా మంగళవారం పత్రికా ప్రకటన జారీ చేశారు.. సోమవారం చోటుచేసుకున్న విషాద ఘటనపై, మంగళవారం వరకు కూడా దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో ఎవరూ ఫిర్యాదు చేయకపోవడంతో సుమోటోగా కేసునమోదు చేసుకున్నారు..

మృతదేహాన్ని నిర్మాణంలో ఉన్న ఇమామ్ పైనుండి కిందకు దించుతున్న దృశ్యం

కార్మికుడిగా నిర్ధారిస్తుండగా..! కమాన్ నిర్మించే మేస్త్రీ మాత్రం తమకు తెలియదని పోలీసులకు తెలిపినట్లు దుండిగల్ ఇన్‌స్పెక్టర్ సతీష్ తెలిపారు.. మరోవైపు కరెంట్ షాక్‌తో సంఘటన స్థలంలోనే మృతి చెందినది కార్మికుడేనని, ఈ విషయం బయటకు తెలియకుండా గుట్టు చప్పుడు కాకుండా మృతదేహాన్ని గాంధి మార్చురికి పోలీసులు తరలించారని..! ఘటన జరిగి 24 గంటలు కావస్తున్న విషయం బయటకు రాకుండా అధికార పార్టీ నాయకులు, అందర్నీ మేనేజ్ చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.. అయితే ఈ కమాన్, కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు తండ్రి పేరును ఈ కమాన్‌కి పెట్టేందుకే కమాన్ నిర్మాణం అవుతున్నట్లు సమాచారం..

### గుర్తుతెలియని మృతదేహంపై పోలీసుల విజ్ఞప్తి..

గుర్తు తెలియని వ్యక్తి విద్యుత్ షాక్‌తో మృతి చెందటంపై అతనికి సంబందించిన వారు ఎవరూ రాలేదని.. పత్రికలో సమాచారాన్ని విస్తృతంగా చేరవేయాలనే ఉద్దేశంతో, మీడియాకి పోలీసులు విజ్ఞప్తి చేశారు.. తేదీ 23 12 2024 సోమవారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తి వయసు అందాజా 30–35 సంవత్సరాలు మల్లంపేట కేవిఆర్ వ్యాలీ వద్ద కొత్తగా నిర్మిస్తున్న ఆర్చ్ పైకి చేతిలో పొడవాటి ఐరన్ రాడ్ పట్టుకొని ఎక్కి తన చేతిలో ఉన్న ఐరన్ రాడ్డుని కరెంట్ తీగలకు అంటించి ఆర్చ్ మీద పడిపోయాడని..! అతని పరిశీలించగా మరణించాడని తెలిసిందని దుండిగల్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.. శవాన్ని ప్రస్తుతం గాంధీ ఆసుపత్రి మార్చురిలో ఉంచడం జరిగింది. మృతుని ఆనవాళ్లు:

ఎత్తు అందాజా 5.5 ఫీట్ , రంగు చామంచయ, జుట్టు నలుపు, ధరించిన దుస్తులు : వైట్ కలర్ షర్ట్ మీద పర్పుల్ కలర్ లైన్స్ తో ఉంది. బ్లూ కలర్ జీన్ ప్యాంటు ఉంది. మొలతాడు ఉంది.

**ఆచూకీ తెలిసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 8332983279, 8341951951, 9490617219 కి సంప్రదించాలని దుండిగల్ పోలీసులు విజ్ఞప్తి చేశారు..**

# ఇందిరమ్మ ఇళ్ళ సర్వేలో.. సౌమ్యంగా వ్యవహరించాలి..





- సర్వే నిర్వహణను మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పరిశీలించారు..
- మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్, లింగాపూర్ తండాలలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే..
- మొబైల్ యాప్ ద్వారా నమోదు ప్రక్రియను కలెక్టర్ పర్యవేక్షించారు..
- నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు..
- దరఖాస్తు వివరాలు నమోదు ప్రక్రియపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు..




**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 24:** తెలంగాణ ప్రభుత్వం డిసెంబర్ 6 నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.. ఇందులో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారితో సౌమ్యంగా ప్రశాంతంగా మాట్లాడుతూ సంబంధిత డాక్యుమెంట్ల వివరాలను సేకరించాలని సర్వే నిర్వహిస్తున్న అధికారులను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం ఆదేశించారు.. మంగళవారం మూడు చింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్, లింగాపూర్ తండాలలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా నమోదు ప్రక్రియను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ పరిశీలించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ సర్వే నిర్వహిస్తున్న అధికారులు దరఖాస్తుదారులతో సౌమ్యంగా, ప్రశాంతంగా మాట్లాడుతూ వారి వివరాలను సేకరించాలని, సంబంధిత డాక్యుమెంట్లను పరిశీలించాలని సూచించారు. ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు పూర్తయ్యాయని, ఇంకా ఎన్ని పెండింగ్ లో ఉన్నాయని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.. నిర్దేశిత గడువులోగా సర్వే పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా ఏ విధంగా వివరాలు నమోదు చేస్తున్నారని యంపిడిఓ ను అడిగి తెలుసుకున్నారు. తొందరపాటుగా కాకుండా జాగ్రత్తగా తప్పులు జరుగకుండా మొబైల్ యాప్ లో నమోదు చేయాలని కలెక్టర్ గౌతమ్ సూచించారు. మొబైల్ యాప్‌లో నమోదు తీరును కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు.. రోజుకు ఎన్ని దరఖాస్తు వివరాలు నమోదు చేస్తున్నారని కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలున్నాయా అని అడుగగా, యాప్ చాలా స్లోగా ఉందని, ఫోటోలు సేవ్ అవ్వడానికి చాలా సమయం పడుతుందని సంబంధిత అధికారులు తెలిపారు. యాప్ లో సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సూచించారు.

ఈ పర్యటనలో ఆర్అండ్ బి ఈఈ శ్రీనివాస మూర్తి, తహాసీల్దారు నర్సింహారెడ్డి , ఎంపిడిఓ వత్సలా దేవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు..

## క్రిస్మస్ పండగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలి..

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 24:** యేసుక్రీస్తు జన్మదినో త్సవమైన క్రిస్మస్ పర్వదినాన్ని ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం అన్నారు. బుధవారం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. జీసస్ జన్మదినాన్నీ క్రైస్తవులు జరుపుకొనే క్రిస్మస్ పండుగను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు ఎంతో పవిత్రంగా భావిస్తారని కలెక్టరు అన్నారు. జీసస్ కరుణామయుడుగా, దయామయుడుగా అందరి ఆరాధనలు అందుకుంటున్నారని అన్నారు. సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం, శాంతియుత సహజీవనం, శత్రువుల పట్ల సైతం క్షమా గుణం కలిగి ఉండటమే యేసుక్రీస్తు అందరికి ప్రబోధించారని దీనిని అనుసరించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కలెక్టర్ మల్కాజిగిరి జిల్లా ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు..



గౌతమ్ పోట్రు.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్..

# మెదక్ చర్చి.. 10 ఏళ్ల నిర్మాణం.. మెతుకు సీమను అన్నంపెట్టి ఆదుకుంది..!

**ప్రేమ, శాంతి సందేశాలను అందించే ఆరాధనా మందిరంగానే మెదక్ చర్చి గురించి తెలుసు. కానీ, ఈ చర్చి కట్టడం వెనక ఒక పెద్ద కథే ఉంది. ఎంతో మంది ఆకలి తీర్చింది ఈ కళాత్మక కట్టడం. మెతుకు సీమ కరువుతో కొట్టుమిట్టాడుతుంటే.. అన్నం పెట్టి ఆదుకుంది. పరమత సహనానికి ప్రతీకగా నిలిచిన ఈ మహా దేవాలయం ప్రస్తుతం క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైంది.**



**హైదరాబాద్ పెన్ పవర్:**మెదక్ చర్చి ప్రపంచ వ్యాప్తంగా ఎంతో పేరుగాంచింది. ఆసియాలోనే అతిపెద్ద చర్చిగా గుర్తింపు పొందింది. ఎప్పుడూ పర్యాటకులతో కళకళలాడుతోంది. ఇక్కడికి క్రైస్తవులే కాకుండా ఇతర మతాల వాళ్లు కూడా వస్తుంటారు. క్రిస్మస్ సందర్భంగా ఇక్కడ సుమారు లక్ష మంది వచ్చి ప్రార్థనలు చేస్తుంటారు. అంతేకాకుండా ఈ చర్చికి ఎన్నో ప్రత్యేకతలున్నాయి. మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో మెదక్ ప్రాంతంలో తీవ్ర కరువు ఏర్పడింది. ఇక్కడి ప్రజలకు వ్యవసాయమే జీవనాధారం.

కరువు వల్ల పంటలు పూర్తిగా నష్టపోయి తినడానికి తిండి కూడా దొరకలేదు. చేసేందుకు పని లేదు. దాంతో కూలీలు, పేద రైతులు పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడింది. అప్పుడే మెదక్ చర్చి నిర్మాణం మొదలుపెట్టారు. దాంతో అనేకమందికి పని దొరికింది. "పనికి ఆహారం' ప్రాతిపదికన ఈ చర్చిని నిర్మించారు. అప్పట్లో మెదక్ తోపాటు, రామాయంపేట, చిన్నశంకరంపేట, కొల్చారం, వెల్దుర్తి, కామారెడ్డి జిల్లాలోని నాగిరెడ్డిపేట, లింగంపేట మండలాలకు చెందిన ఎంతోమంది చర్చి నిర్మాణ పనుల్లో పాల్గొన్నారు.

### సువార్త సేవకుడుగా వచ్చి

ఈ చర్చిని నిర్మిచింది చార్లెస్ వాకర్ ఫాస్నెట్. ఇంగ్లాండ్ లోని షఫిల్టు అనే నగరానికి చెందిన ఫాస్నెట్ సువార్త సేవలు అందించేందుకు 1895లో ఇండియాకు వచ్చాడు.. కొన్నాళ్లు మద్రాస్ లో ఉన్న తర్వాత సికింద్రాబాద్ కు వచ్చి తిరుమలగిరిలోని గ్యారోసిన్ చర్చిలో పనిచేశాడు. ఆ తర్వాత 1897లో మెదక్ లో మత బోధకుడు బర్లిన్ దొర నిర్మించిన చాపెల్ చర్చి ప్రచారకుడిగా బదిలీ అయ్యాడు. ఫాస్నెట్ అత్తామామలు అతడు ఉండేందుకు మెదక్ మిషన్ కాంపౌండ్లో రెండంతస్తుల భవనం కట్టించారు. ఒక రోజు సాయంత్రం ఫాస్నెట్ తన భవనంపై నడుస్తూ చర్చిని చూశాడు. తన ఇంటి కంటే చర్చి చిన్నగా ఉండడం అపచారంగా భావించాడు. అప్పుడే పెద్ద చర్చిని కట్టించాలని నిర్ణయించుకున్నాడు.

### పదేళ్ల పాటు నిర్మాణం

చర్చి కట్టించేందుకు ఫాస్నెట్ ఇంగ్లాండ్ లోని తన మిత్రుడు ఇంజనీర్ బ్రాతో 200 మోడళ్లు గీయించాడు. కానీ అందులో నుంచి ప్రస్తుత చర్చి నమూనాను ఎంపిక చేశాడు. 1914లో ప్రారంభమైన ఈ చర్చి నిర్మాణం.. పనులు పదేళు కొనసాగింది. రాళ్లు, దంగుసున్నం ఉపయోగించి 173 అడుగుల టవర్, 100 అడుగుల వెడల్పు, 200 అడుగుల పొడవుతో ఈ చర్చిని గోథిక్ శైలిలో నిర్మించారు. ఇందుకోసం దేశ, విదేశాలకు చెందిన ఎంతోమంది నిపుణులు పనిచేశారు. చర్చిలోపల ప్రార్థన చేసేందుకు కట్టించిన హాలులో ఫ్లోరింగ్ కు తెలుపు, ఎరుపు, నలుపు రంగుల ఇటాలియన్. టైల్స్ వినియోగించారు: జెకోస్లోకియా దేశస్తులు. దేవదారు కర్రతో గద్ద రూపంలో తయారు. చేసిన బైబిల్ పఠన వేదిక అందరినీ ఆకట్టుకుంటోంది. రంగూన్ టేకుతో రూపొందించిన ప్రభు భోజనపు బల్ల, రోజ్ వుడ్తో తయారు చేసిన టేబుళ్లు, కుర్చీలు, దర్వాజాలు... అన్నీ ప్రత్యేకమే.

### వావ్... గ్లాస్ విండోస్

చర్చిలో గ్లాస్ విండోస్ ప్రత్యేక ఆకర్షణ. లండన్ కు చెందిన కళాకారుడు ఫ్రాంక్ 'ఓ' సాలిస్ బరి చర్చిలో ఎత్తైన విండోస్ పై చిన్నచిన్న రంగుల స్టెయిన్లెస్ గ్లాస్ ముక్కలకు పేర్చి ఏసుక్రీస్తు జీవితంలోని ప్రధాన ఘట్టాలను రూపొందించాడు. చర్చిలో కుడివైపు ఉన్న కిటికీపై క్రీస్తు జననం, ఎడమవైపు ఉన్న కిటికీపై శిలువపై క్రీస్తు వేలాడుతున్న దృశ్యం, ఎదురుగా ఉన్న విండోపై క్రీస్తు ఆరోహణ దృశ్యాలు ఉంటాయి. బయట నుంచి సూర్యకాంతి పడినపుడు మాత్రమే ఈ కిటీకీలపై ఉన్న దృశ్యాలు స్పష్టంగా కనిపిస్తాయి.

### సీఎస్ఐ డయాసిస్ కేంద్రం

గతంలో ఈ చర్చి ప్రార్థనాలయంగా మాత్రమే ఉండేది. 1947లో చర్చి ఆఫ్ సౌత్ ఇండియా (సీఎస్ఐ) ఆవిర్భవించాక డయాసిస్ కేంద్రంగా మారింది. ఆ తర్వాత బిషప్ను నియమించడంతో కెథడ్రిల్ అయింది. మెదక్ డయాసిస్ పరిధిలో ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, రంగారెడ్డి. హైద్రాబాద్ జిల్లాలు ఉన్నాయి. సీఎస్ఐ ఆధ్వర్యంలో దయాసిస్ పరిధిలోని జిల్లాలో ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్లు, హాస్టళ్లు, క్రేమ్లు, ఓల్టేజ్ హెూంలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ఈ డయాసిస్ బిషప్ గా రైట్ రెవరెండ్ ఏ.సీ. సాల్మన్ ఉన్నారు.

### వైభవంగా క్రిస్మస్ వేడుకలు

ప్రతి క్రిస్మస్ కి ఇక్కడ వైభవంగా వేడుకలు జరుగుతాయి. ఉత్సవాలకు విదేశాల నుంచి కూడా భక్తులు వస్తుంటారు. పర్యాటకులు మాత్రం ఏడాది పొడువునా చర్చిని చూసేందుకు వస్తుంటారు. ప్రార్థనల్లో పాల్గొని మత గురువుల ఆశీస్సులు తీసుకుంటారు. ప్రస్తుతం క్రిస్మస్ వేడుకలకు చర్చిని అందంగా అలంకరించారు. ఇక్కడ క్రిస్మస్ తర్వాత కూడా మూడు రోజుల పాటు రద్దీ ఉంటుంది.

# సంధ్య థియేటర్ ఘటన.. అల్లు అర్జున్ బౌన్సర్ ఆంటోని అరెస్ట్..

**హైదరాబాద్ పెన్ పవర్:**సంధ్య థియేటర్ తొక్కిసలాటకు కారణమైన ప్రధాన నిందితుడు బౌన్సర్ ఆంటోనీని చిక్కడ పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. మహిళా తొక్కిసలాటకు ప్రధాన కారకుడిగా ఆంటోనీని గుర్తించిన పోలీసులు డిసెంబర్ 23న అరెస్ట చేశారు. సినిమా ఈవెంట్ లు ఎక్కడ జరిగినా బౌన్సర్లకు ఆర్గనైజర్ గా పనిచేస్తుంటాడు. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగిన సమయంలో కూడా ఆంటోని బన్నీకి సెక్యూరిటీగానే ఉన్నాడు. కాసేపట్లో ఆంటోనిని సంధ్య థియేటర్ కు తీసుకెళ్ళనున్నారు పోలీసులు.

మరో వైపు చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ లో అల్లు అర్జున్ విచారణ పూర్తయింది. సెంట్రల్ జోన్



డీసీపీ ఆకాంక్ష్ యాదవ్, ఏసీపీ రమేశ్, ఇన్ స్పెక్టర్ రాజునాయక్ అల్లు అర్జున్‌ను విచారించారు. న్యాయవాదులతో కలిసి అల్లు అర్జున్ విచారణకు హాజరు కావడం గమనార్హం. అడ్వకేట్ అశోక్ రెడ్డి సమక్షంలో పోలీసులు అల్లు అర్జున్‌ను విచారించారు.

అల్లు అర్జున్ బయటకు రానున్నారు. ఈ మేరకు పీఎస్ దగ్గర పోలీసులు భారీగా భద్రత ఏర్పాటు చేశారు. దాదాపు రెండున్నర గంటల పాటు ప్రశ్నలతో అల్లు అర్జున్ ను ఉక్కిరిబిక్కిరి చేశారు. దాదాపు 20కి పైగా ప్రశ్నలు వేసినట్లు తెలుస్తోంది. కొన్ని ప్రశ్నలకు అల్లు అర్జున్ తెలియదని.. మరి కొన్ని ప్రశ్నలకు మౌనంగా ఉన్నారని సమాచారం.

## అల్లు అర్జున్‌పై పెట్టిన కేసు చాలా చిన్నది: ఎంపీ రఘునందన్ రావు




**హైదరాబాద్ పెన్ పవర్:** సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించి బీజేపీ ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. ఈ ఘటనను రాష్ట్ర ప్రభుత్వం కావాలని పెద్దగా చేస్తోందని ఆయన ఆరోపించారు. హీరో అల్లు అర్జున్‌పై పెట్టిన కేసు చాలా చిన్నదని అన్నారు. భద్రతా వైఫల్యం ఉన్న విషయాన్ని పక్కనపెట్టి హీరోను మాత్రమే ప్రభుత్వం కారణంగా చూపుతోందన్నారు. ఒక తప్పును కప్పిపుచ్చే ప్రయత్నంలో ప్రభుత్వం అనేక తప్పులు చేస్తోందని ఎంపీ ఆరోపించారు. బన్నీ ప్రెస్ మీట్ పెట్టడానికి వీలు లేనప్పుడు, సీపీ వీడియోలు ఎలా విడుదల చేస్తారని ఆయన ప్రశ్నించారు.

ప్రభుత్వం కక్షగట్టినట్లు ప్రవర్తించడం సరికాదన్నారు. ఈ కేసుకి సంబంధించి ప్రభుత్వం కావాలని సెన్సేషన్ చేస్తోందన్నారు. న్యాయస్థానం ఇప్పటికే 30 రోజుల బెయిల్ ఇచ్చినందున పోలీసులు ఏ వ్యక్తిపైనా ప్రతీకారం తీర్చుకోకూడదంటూ రఘునందన్ రావు చెప్పుకొచ్చారు.

## అల్లు అర్జున్ ఇంటికి పరదాలు.. కనిపించకుండా మొత్తం కప్పేశారు



**హైదరాబాద్ పెన్ పవర్:**హీరో అల్లు అర్జున్ ఇంటికి పరదాలు కట్టారు.. జూబ్లీహిల్స్ లోని ఆయన ఇంటిని పరదాలతో కప్పేశారు. ఇంట్లో వాళ్లు బయటకు కనిపించకుండా.. బయట వాళ్లు ఇంట్లో వాళ్లను చూడకుండా.. ఇంటి మొత్తాన్ని పరదాలతో కప్పేశారు. చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ లో అల్లు అర్జున్ ను.. పోలీసులు విచారిస్తున్న సమయంలోనే.. అత్యంత వేగంగా.. చకచకా ఈ పనులు జరిగిపోయాయి. మొన్నటికి మొన్న అల్లు అర్జున్ ఇంటిపై కొందరు దాడి చేయటం.. ఆయన ఇంటిపై రాళ్లు, టమాటాలు విసిరివేయటం.. ఇంటి ఆవరణలోని పూల కుండీలను ధ్వంసం చేయటం తెలిసిందే..అల్లు అర్జున్ ఇంటిపై రాళ్ల దాడి జరిగిన నాలుగు రోజుల తర్వాత.. ఇప్పుడు పరదాలు కట్టటం ఆసక్తిగా మారింది. పోలీస్ స్టేషన్ లో పోలీస్ విచారణ జరుగుతున్న సమయంలోనే.. ఈ పరదాలు కట్టటం వెనక భద్రతా కారణాలు ఏమైనా ఉన్నాయా లేక మరేదైనా కారణం ఉందా అనే చర్చ నడుస్తుంది. అల్లు అర్జున్ ఇంటిపై ఇటవలే ఓయూ జేఏసీ నేతలు దాడి చేశారు. ఈ క్రమంలోనే సేఫ్టీ కోసం ఇంటిని పరదలు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది.

### అల్లు అర్జున్ ఇంటిపై దాడి

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో చనిపోయిన రేవతి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఓయూ జేఏసీ నేతలు డిసెంబర్ 22న అల్లు అర్జున్ ఇంటిపై దాడి చేశారు. గోడ దూకి ఇంట్లోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఇంటి ఆవరణలో ఉన్న పూల కుండ్లను పగులగొట్టారు.

## 'కుర్ కురే' చిచ్చు... కొట్టుకున్న రెండు కుటుంబాలు... 10 మందికి తీవ్ర గాయాలు




హైదరాబాద్ పెన్ పవర్:20 రూపాయల కుర్ కురే ప్యాకెట్ రెండు కుటుంబాల మధ్య గొడవ పెట్టింది. రెండు కుటుంబాలు పరస్పరం దాడి చేసుకోవడంతో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. పలువురు వ్యక్తులు పరారీలో ఉన్నారు. ఈ ఘటన కర్ణాటకలోని దావణగెరె జిల్లా చన్నగిరి తాలూకా హొన్నబాగా గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... అతీఫుల్లా అనే వ్యక్తికి చెందిన కిరాణా షాపులో సద్దాం అనే వ్యక్తి పిల్లలు ఒక కుర్ కురే ప్యాకెట్ కొన్నారు. అయితే ఎక్స్ పైరీ అయిన కుర్ కురేను అమ్మారంటూ సద్దాం కుటుంబీకులు వచ్చి ప్రశ్నించారు. దీంతో అతీఫుల్లా, సద్దాం కుటుంబాల మధ్య గొడవ ప్రారంభమయింది. ఇరు కుటుంబాలకు చెందిన వ్యక్తులు దారుణంగా కొట్టుకున్నారు. ఆ తర్వాత అతీఫుల్లా మనుషులు మరో రెండు వాహనాల్లో వచ్చి సద్దాం హోటల్ లో ఉన్న వస్తువులను చెల్లాచెదురుగా పడేశారు. ఈ గొడవలో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు.అనంతరం రెండు కుటుంబాలు చన్నగిరి పోలీస్ స్టేషన్ లో ఒకరిపై మరొకరు ఫిర్యాదు చేసుకున్నారు. ఈ క్రమంలో అరెస్ట్ భయంతో సుమారు 25 మంది పరారయ్యారు. మరోవైపు 20 రూపాయల కుర్ కురే ఇంత పని చేసిందా? అని స్థానికులు ఆశ్చర్యపోతున్నారు.

## అల్లు అర్జున్ పట్ల రేవంత్ రెడ్డి దారుణంగా వ్యవహరిస్తున్నారు



హైదరాబాద్ పెన్ పవర్: సీఎం రేవంత్ రెడ్డి తన స్వార్థ రాజకీయాల కోసం అల్లు అర్జున్ పట్ల దారుణంగా వ్యవహరిస్తున్నారని బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనను తన రాజకీయాల కోసం వాడుకోవడం సరికాదన్నారు. ఇక్కడ సినిమా హీరోలా? రాజకీయ నాయకులా? మరొకరా? అనే విషయం పక్కన పెడితే రాజకీయాలు చేయవద్దన్నారు. అల్లు అర్జున్ అరెస్ట్, ఆయన కుటుంబాన్ని ఇబ్బందిపెట్టడం, ఇంటిపై దాడి... ఇవన్నీ కక్ష సాధింపు చర్యలేనని మండిపడ్డారు. ఆమె కిమ్స్ ఆసుపత్రిలో శ్రీతేజ్‌ను పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ... సినీ పరిశ్రమ, రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబానికి అండగా ఉండాలని సూచించారు. శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానన్నారు. రేవతి మరణం బాధాకరమన్నారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఆలోచించాలని సూచించారు. కాంగ్రెస్, మజ్లిస్ ఒకటేనని అసెంబ్లీ జరుగుతున్న తీరును చూసిన ఎవరికైనా అర్థమవుతుందన్నారు.సంధ్య థియేటర్ ఘటనపై మజ్లిస్ పార్టీతో ప్రశ్న అడిగించుకొని... రేవంత్ రెడ్డి సమాధానం ఇచ్చినట్లుగా ఉందన్నారు. అల్లు అర్జున్ పట్ల పోలీసుల తీరు సరైంది కాదన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి వ్యవహారాలను రాజకీయం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో శాంతిభద్రతలు గాడి తప్పాయన్నారు.

## బ్యాంక్ లోన్ తీసుకున్నవారు మరణిస్తే... ఎవరు కట్టాలి? రూల్స్ ఏంటి?

బ్యాంకులు, ఫైనాన్షియల్ సంస్థల నుంచి వివిధ రకాల రుణాలు తీసుకునే వ్యక్తులు

అందులో కొన్ని సెక్యూర్డ్, మరికొన్ని అన్ సెక్యూర్డ్ లోన్లు

ఒకవేళ రుణం తీసుకున్న వ్యక్తి మరణిస్తే ఆ అప్పు ఎవరు తీర్చాలనే సందేహాలకు నిపుణుల సమాధానాలు ఇవే..



హైదరాబాద్ పెన్ పవర్:ప్రస్తుతం బ్యాంకు లోన్లు, క్రెడిట్ కార్డులు లేనివారంటూ దాదాపుగా ఎవరూ లేరు. హోం లోన్, వెహికల్ లోన్, పర్సనల్ లోన్, క్రెడిట్ కార్డులు... ఇలా ఎన్నో రకాల రుణాలు తీసుకుంటూ ఉంటారు. అయితే ఇలా లోన్ తీసుకున్న వ్యక్తి ఒకవేళ దురదృష్టవశాత్తు మరణిస్తే... ఆ లోన్లు ఎవరు తీర్చాలనే సందేహాలు చాలా మందికి ఉంటాయి. దీనిపై ఆర్థిక నిపుణులు పలు అంశాలను వెల్లడిస్తున్నారు. ఆయా లోన్లను బట్టి, ఆ లోన్లు తీసుకునేప్పుడు జరిగిన ప్రక్రియను బట్టి రుణాల తిరిగి చెల్లింపు ఆధారపడి ఉంటుందని చెబుతున్నారు. ఆ వివరాలు ఇవిగో...

లోన్ ఏదైనా, ఏ రకమైనా సరే... సహ రుణదారు, గ్యారెంటర్ ఉన్నప్పుడు ప్రధాన రుణ స్వీకర్త మరణిస్తే వారు రుణం చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ వారు చెల్లించకపోతే వారిపై బ్యాంకులు చట్టపరమైన చర్యలు తీసుకుంటాయి. ఏదైనా ఆస్తి తాకట్టు పెట్టి ఉన్నట్టయితే... సదరు ఆస్తిని వేలం వేసి రుణాన్ని రికవరీ చేసుకుంటాయి. ఒకవేళ రుణాలకు సంబంధించి ఇన్సూరెన్స్ తీసుకుని ఉంటే... బ్యాంకులు/ఆర్థిక సంస్థలు సంబంధిత ఇన్సూరెన్స్ ను క్లెయిమ్ చేసుకుని రుణాన్ని రికవరీ చేసుకుంటాయి.

**హోం లోన్ విషయంలో అయితే...?**

ఇల్లు కొనడానికి, కట్టుకోవడానికి తీసుకున్న 'హోం లోన్' అయితే... సదరు ఇల్లును బ్యాంకుకు గ్యారెంటీగా పెట్టి ఉంటారు. కాబట్టి హోం లోన్ తీసుకున్నవారు మరణిస్తే... బ్యాంకులు, ఆర్థిక సంస్థలు మొదట వారి చట్టబద్ధ వారసులను లోన్ తీర్చాల్సిందిగా కోరుతాయి. ఒకవేళ వారు నిరాకరించినా, చెల్లించలేకపోయినా... సదరు ఇంటిని వేలం వేసి రుణాన్ని రికవరీ చేసుకునే హక్కు బ్యాంకులు/ఆర్థిక సంస్థలకు ఉంటుంది.

**కార్ లోన్ విషయంలో అయితే...?**

ఒకవేళ కార్ లోన్, ఇతర వెహికల్ లోన్ తీసుకున్న వ్యక్తి మరణిస్తే.. వారి వారసులను బ్యాంకులు/ఆర్థిక సంస్థలు సంప్రదిస్తాయి. వారు చెల్లించలేకపోయినా, నిరాకరించినా... సదరు వాహనాన్ని వేలం వేసి రుణాన్ని రికవరీ చేసుకుంటాయి.

**వ్యక్తిగత రుణాలు (పర్సనల్ లోన్లు), క్రెడిట్ కార్డులకు అయితే?**

పర్సనల్ లోన్లు, క్రెడిట్ కార్డులను అన్ సెక్యూర్డ్ లోన్లుగా పేర్కొంటారు. అంటే వీటి విషయంలో బ్యాంకులు ఎలాంటి గ్యారంటీ తీసుకుని ఉండవు. ఒకవేళ రుణం, క్రెడిట్ కార్డులు తీసుకున్న వ్యక్తి మరణిస్తే... బ్యాంకులు వారి కుటుంబ సభ్యులను, చట్టబద్ధ వారసులను సంప్రదిస్తాయి. వారు చెల్లించేందుకు నిరాకరించినా... బ్యాంకులు/ఆర్థిక సంస్థలు ఏమీ చేయలేవు. చెల్లించాలంటూ బలవంత పెట్టడానికి కూడా అవకాశం ఉండదు.

**రుణాలు తీర్చేయడమే మంచిది...**

అయితే వీలైనంత వరకు వారసులు ఇలాంటి రుణాలను తీర్చేయడం మంచిదని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఒకవేళ పూర్తిగా తీర్చలేకపోతే... బ్యాంకులు/ ఆర్థిక సంస్థలతో చర్చించి వీలనంత మొత్తం చెల్లించి క్లోజ్ చేయించుకోవడం మంచిదని సూచిస్తున్నారు. భవిష్యత్తులో వారసులకు బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి రుణాలు తీసుకోవాల్సిన పరిస్థితి వస్తే... ఇది ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొంటున్నారు.

## అల్లు అర్జున్ వెనుక ఒక శక్తి ఉంది.. రేవంత్ ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు జరుగుతున్నాయి: న్యాయవాది శ్రీనివాస్ రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు పెద్ద ప్లాన్ వేశారన్న శ్రీనివాస్ రెడ్డి

వారం రోజుల్లో బీఆర్ఎస్, బీజేపీ ఆ పని కానిచ్చేయాలనుకుంటున్నాయని వ్యాఖ్య

బాధిత కుటుంబానికి అండగా నిలవాలని విన్నపం




హైదరాబాద్ పెన్ పవర్:సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసు విషయంలో తెలంగాణ హైకోర్టు సీనియర్ న్యాయవాది పాదూరి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. హీరో అల్లు అర్జున్ వెనుక ఒక మహా శక్తి ఉందని ఆయన అన్నారు. అయితే, రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు పెద్ద ప్లాన్ వేశారని... ఈ వారం రోజుల్లోనే బీఆర్ఎస్, బీజేపీలు ఆ పని పూర్తి చేయాలనుకుంటున్నాయని శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. అల్లు అరవింద్ కుటుంబాన్ని కాపాడేందుకు ప్రతిపక్షాలు ఉన్నాయని... బాధిత కుటుంబానికి అండగా నిలవాల్సింది తెలంగాణ సమాజమేనని అన్నారు. బాధిత కుటుంబానికి అండగా నిలిచే వారే నిజమైన తెలంగాణవాదులు అని చెప్పారు. సినీ పరిశ్రమకు అండగా నిలిచిన వాళ్లు తెలంగాణ ద్రోహులుగా నిలిచిపోతారని అన్నారు. ఈ వ్యాఖ్యలు చేసినందుకు తనపై ఎవరైనా ఎలాంటి కేసులు పెట్టినా ఎదుర్కొనేందుకు తాను సిద్ధమని చెప్పారు.

# శ్రీతేజ్ కోలుకుంటున్నాడు.. కేసు వాపస్ తీసుకుంటా: రేవతి భర్త భాస్కర్





**హైదరాబాద్ పెన్ పవర్:**సంధ్య థియేటర్ తొక్కిసలాట బాధితుడు శ్రీతేజ్ తండ్రి భాస్కర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం శ్రీతేజ్ కోలుకుంటున్నాడని... ఇప్పుడిప్పుడే ట్రీట్మెంట్ కి పాజిటివ్ గా రెస్పాండ్ అవుతున్నాడని, కళ్ళు తెరచి చూస్తున్నాడని అన్నారు. తమ వల్ల అల్లు అర్జున్ అరెస్ట్ అవ్వడం ఇష్టం లేదని.. అల్లు అర్జున్ పై పెట్టిన కేసు వాపసు తీసుకుంటానని అన్నారు భాస్కర్. ప్రభుత్వం నుండి కోమటిరెడ్డి హామీ ఇచ్చారని.. అల్లు అర్జున్ రూ. 25లక్షలు ప్రకటించారని.. ఇప్పటికి రూ. 10లక్షలు ఇచ్చారని అన్నారు భాస్కర్. మైత్రి మూవీస్ వారు రూ. 50లక్షలు ఇచ్చారని.. సుకుమార్ ఫ్యామిలీ కూడా అండగా ఉందని అన్నారు భాస్కర్.ఇదిలా ఉండగా.. హాస్పిటల్ కి వెళ్లి శ్రీతేజ్ కుటుంబాన్ని పరామర్శించిన నిర్మాత దిల్ రాజు కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.

ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని ఇక రేవతి కుటుంబానికి అండగా నిలిచి ఆదుకుంటామని అన్నాడు. ప్రస్తుతం ఇండస్ట్రీలో జరుగుతున్న గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశానని తెలిపారు. ఈ క్రమంలో ఇటీవల TFDC కు చైర్మన్ గా నియమించే సమయంలో ఇండస్ట్రీ కు ప్రభుత్వం కు బ్రిడ్జి గా పని చెయ్యాలని చెప్పారు. అలాగే శ్రీతేజ తండ్రి భాస్కర్ కి ఇండస్ట్రీ లో ఉద్యోగం ఇచ్చే ఆలోచన గురించి సిఎం కు చెప్తే..సిఎం మంచి నిర్ణయం అని చెప్పారని అన్నారు.

ఇదిలా ఉండగా.. సంధ్య థియేటర్ ఘటన రిమాండ్ రిపోర్టులో నిందితుల లిస్ట్ ను పోలీసులు విడుదల చేశారు. ఈ కేసులో అల్లు అర్జున్ ను ఏ11 గా చేర్చిన పోలీసులు.. ఏ 18గా పుష్ప నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్ నిర్మాతను చేర్చారు. ఏ1 నుంచి ఏ8 వరకు థియేటర్ యజమానులు, మేనజర్ ను చేర్చారు. ఏ9 ,ఏ 10 గా సంధ్య థియేటర్ సెక్యూరిటీ, మేనేజర్ ను చేర్చారు. ఏ 11 నుంచి ఏ 17 వరకు అల్లు అర్జున్, బౌన్సర్, సెక్యూరిటీ పేర్లను చేర్చారు. ఏ 18గా మైత్రీమూవీస్ ను చేర్చారు.

# బౌన్సర్లు రౌడీల్లా ప్రవర్తిస్తున్నారు

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన.. బౌన్సర్ల విధానంపై ఎమ్మెల్యే కూనంనేని సంచలన వ్యాఖ్యలు

ఆ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్

రౌడీయిజాన్ని ప్రోత్సహించే సినిమాలకు సెన్సార్ అనుమతులు వద్దని విజ్ఞప్తి

తొక్కిసలాట ఘటనను రాజకీయం చేయొద్దన్న సీపీఐ నేత



**హైదరాబాద్ పెన్ పవర్:**సినిమా రంగంలో మార్పు రావాల్సిన అవసరం ఉందని, విలన్లను హీరోలుగా చిత్రీకరించే పద్ధతిలో మార్పు రావాలని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజను నేడు పరామర్శించిన ఆయన.. వైద్యులను అడిగి బాలుడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. శ్రీతేజ ఆరోగ్యం విషమంగానే ఉన్నప్పటికీ క్రమంగా కోలుకుంటున్నట్టు వైద్యులు చెప్పారని తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగిన వెంటనే పోలీసులు సీపీఆర్ చేయడంతో బాలుడి ప్రాణాలు దక్కాయని వైద్యులు చెప్పారని పేర్కొన్నారు. తొక్కిసలాట ఘటన సినీ పరిశ్రమకు, ప్రభుత్వానికి మధ్య వివాదంగా మారిందని, దీనిని రాజకీయం చేయడం మానుకోవాలని హితవు పలికారు. బౌన్సర్లు గూండాల్లా ప్రవర్తిస్తుండటంతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని విమర్శించారు. ఈ వ్యవస్థను రద్దు చేయాలని కమ్యూనిస్టు పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నట్టు చెప్పారు. సామాజిక సందేశాత్మక సినిమాలకు సెన్సార్ బోర్డు అనుమతులు ఇవ్వకుండా పోలీసు వ్యవస్థను అణచివేసేలా రౌడీయిజాన్ని ప్రోత్సహించే సినిమాలకు అనుమతులు ఇవ్వడం బాధాకరమని కూనంనేని ఆవేదన వ్యక్తం చేశారు.

## అదానీ చేసుకున్న ఒప్పందాలను వెంటనే రద్దు చేయలేం..

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో అదానీ పెట్టుబడుల ఒప్పందాల రద్దుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో మాజీ ఎమ్మెల్సీ యాదవరెడ్డి రాసిన 'నట్స్ అండ్ బోల్ట్స్ ఆఫ్ వార్ అండ్ పీస్' పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అదానీ పెట్టుబడుల ఒప్పందాలను వెంటనే రద్దు చేయలేమన్నారు. గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను ఒక్క సంతకంతో రద్దు చేసే పరిస్థితి ఉండదన్నారు. మోదీ ప్రధాని అయ్యాక ప్రైవేటు పెట్టుబడులు పెరిగాయని ఆరోపించారు.

చైనా రెండు వేల కిలోమీటర్ల మేర భారత భూభాగాన్ని ఆక్రమించిందని, దీనిపై మాట్లాడేందుకు ఎవరికీ ధైర్యం చాలడం లేదన్నారు. మోదీ అధికారంలోకి వచ్చాక భారత్ చాలా భూభాగాన్ని కోల్పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో అంతర్యుద్ధం కొనసాగుతోందన్నారు. మణిపూర్ అంశంలో భారత్ బలగాలు ఎందుకు జోక్యం చేసుకోవడం లేదని ప్రశ్నించారు. భారత్ కోల్పోయిన భూమి, మణిపూర్ అంశాలపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని డిమాండ్ చేశారు.ముల్కీ రూల్స్ పోరాటం నుంచి నేటి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం వరకు ప్రత్యేక పరిమాణ ఘట్టాలపై కూడా పుస్తకం తీసుకు రావాలని కోరారు. శాంతిని కాంక్షిస్తూ 35 ఏళ్ల సుదీర్ఘ అనుభవంతో యాదవరెడ్డి 'నట్స్ అండ్ బోల్ట్స్ ఆఫ్ వార్ అండ్ పీస్' పుస్తకాన్ని రాశారన్నారు.

## వారు పడుతున్న ఇబ్బందిని రేవంత్ రెడ్డి, నేను గమనిస్తున్నాం

**హైదరాబాద్ పెన్ పవర్:**సర్పంచ్‌లు (మాజీ), స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు పడుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను గమనిస్తున్నామని, అందుకే నిధులను విడుదల చేసే ఆలోచన చేస్తున్నట్లు తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఆయన ఈరోజు మీడియాతో మాట్లాడుతూ... సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీల (మాజీ) పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని భావిస్తున్నామన్నారు.

అయితే ఈ నిధుల విషయంలో బీఆర్ఎస్ నేతలు ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదన్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు దాదాపు రూ.1,300 కోట్ల వరకు ఉన్నాయన్నారు. ఇందులో రూ.10 లక్షల లోపు బకాయిల విలువ దాదాపు రూ.400 కోట్లుగా ఉందన్నారు. తొలుత ఈ బిల్లులను విడుదల చేసే ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం వారి బిల్లులను పెండింగ్‌లో పెట్టిందని ఆరోపించారు.

## భారత జలాలలోకి వస్తే అంతు చూడటమే.. నేవీలోకి రెండు యుద్ధనౌకలు

**హైదరాబాద్ పెన్ పవర్:** దేశీయంగా అభివృద్ధి చేసిన రెండు యుద్ధ నౌకలు ఐఎన్ఎస్ నీలగిరి(ఫ్రీగేట్), ఐఎన్ఎస్ సూరత్(డిస్ట్రాయర్)లు నౌకాదళంలోకి చేరాయి. ఈ రెండు యుద్ధ నౌకలను మజగావ్ డాక్స్ షిప్ బిల్డర్స్ లిమిటెడ్ (ఎండీఎల్), ఇండియన్ నేవీకి చెందిన వార్ షిప్ డిజైన్ బ్యూరోలు సంయుక్తంగా దేశీయంగా అభివృద్ధి చేశాయి.

**ఐఎన్ఎస్ నీలగిరి**

మజగావ్ డాక్స్ షిప్ బిల్డర్స్ లిమిటెడ్ (ముంబయి), గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్, ఇంజినీర్స్ లిమిటెడ్(కోల్‌కతా)లు ప్రాజెక్ట్ 17ఏ కింద నిర్మిస్తున్న ఏడు పీ17ఏ యుద్ధనౌకల్లో నీలగిరి మొదటిది. దీనిని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేశారు. ఇందులో అమర్చిన అధునాతన సాంకేతికత ఆయుధాలు, సెన్సర్ల ద్వారా శత్రుదేశాల జలంతర్గాములు, ఉపరితల యుద్ధనౌకలు, యాంటీ షిప్ క్షిపణులు, యుద్ధ విమానాలను ఎదుర్కోగలదు.

**ఐఎన్ఎస్ సూరత్**

ప్రాజెక్ట్ 15 బి కింది నిర్మిస్తున్న నౌకల్లో నాలుగోది ఐఎన్ఎస్ సూరత్. యుద్ధనౌక సూరత్‌లో బ్రహ్మోస్ క్షిపణులు, బరాక్%-%8 మీడియం రేంజ్ సర్ఫేస్ టు ఎయిర్ క్షిపణులు, దేశీయంగా అభివృద్ధి చేసిన యాంటీ సబ్ మెరైన్ ఆయుధాలు, సెన్సార్లు అమర్చారు.

## కాంగ్రెస్ ఎంపీ ఫిర్యాదు... హెచ్‌సీఏ కార్యాలయంలో విజిలెన్స్ సోదాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** హెచ్‌సీఏ కార్యాలయంపై విజిలెన్స్ శాఖ మెరుపు దాడులు చేసింది. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఫిర్యాదుతో విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. అక్రమ టెండర్ల ఆరోపణలు రావడంతో అందుకు సంబంధించిన అన్ని రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌లో అక్రమాలు జరిగాయంటూ ఎంపీ ఫిర్యాదు చేశారు. అంతర్జాతీయ మ్యాచ్ ల సందర్భంగా క్యాటరింగ్, రవాణా సేవల కోసం టెండర్ ప్రక్రియ విషయాల్లో యాజమాన్యం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటోందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గతంలో విజిలెన్స్ డీజీపీకి లేఖ రాశారు. అపెక్స్ కౌన్సిల్‌తో సరైన సంప్రదింపులు లేకుండా నిర్ణయాలు తీసుకున్నారని, నిర్ణయాధికారాలు కొంతమంది వ్యక్తుల చేతుల్లోనే ఉన్నాయని పేర్కొన్నారు. టెండర్ లేకుండానే ఐపీఎల్ కాంట్రాక్టులు ఇవ్వడం వంటి నిర్ణయాలు హెచ్‌సీఏ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తాయన్నారు. హెచ్‌సీఏ సమగ్రతను పునరుద్ధరించడానికి చర్యలు తీసుకోవాలని చామల కిరణ్ కుమార్ రెడ్డి విజిలెన్స్ డీజీపీని కోరారు.

## పేదల అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు

మీ మైై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

**హైదరాబాద్ పెన్ పవర్:** మీ మైై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1340 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున లక్ష్మీగణపతి,రాజన్న మరియూ భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నదాతలుగా కూతురి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గుడిసె పద్మ కిషన్ దంపతులు,సతీమణి జన్మదినోత్స వాన్ని పురస్కరించుకుని మామిండ్ల వెంకటేష్ సరిత దంపతులు,జువ్వాడి స్నేహలత వెంకటేశ్వరరావు దంపతులు,ప్రతాప స్వప్న సంపత్ దంపతులు,నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు,గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు,దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు,రామడుగు శ్రీలత,కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు,శిరీష సాయిచంద్ర దంపతులు,శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని అన్నదాన కార్యక్రమానికి శాశ్వత సభ్యత్వం పొందాలి అనుకునే అన్నదాతలు ట్రస్టు సభ్యులను గాని ట్రస్టు ఫోన్ నం92469 39388 నంబరు ద్వారా సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు.అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డాక్టర్.బెజ్జంకి రవీందర్,నాగుల చంద్రశేఖర్,పొలాస రాజేందర్,సగ్గు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# నీళ్లు ఎక్కువ తాగి ప్రాణాల మీదకు తెచ్చుకున్న మహిళ.. రోజుకెన్ని నీళ్లు తాగాలి.?




**హైదరాబాద్ పెన్ పవర్:**రోజుకు కనీసం 4 లీటర్ల వరకు నీళ్లు తాగాలని హెల్త్ కు మంచిదని చెబుతుంటారు కొందరు డాక్టర్లు. కొందరు ఇదే పనిగా నీళ్లు తాగేస్తుంటారు. ఏదైనా స్థాయికి మించితే అది ఆరోగ్యానికే ప్రమాదం. నీళ్లు ఎక్కువ తాగితే కూడా అది ఆరోగ్యానికి మంచిది కాదు. అనవసరంగా ప్రాణాల మీదకు వస్తుంది.

**అసలేం జరిగిందంటే?**

లేటెస్ట్ గా హైదరాబాద్ లో ఓ మహిళ ఉదయం నిద్రలేచిన వెంటనే ఒకేసారి 4 లీటర్ల నీళ్లు తాగి ఆస్పత్రి పాలైంది. ఐసీయూలో చికిత్స పూర్తయిన తర్వాత నాలుగురోజులకు ఆమెను డిశ్చార్జ్ చేశారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉంది. ఈ విషయాన్ని హైదరాబాద్ అపోలో ఆస్పత్రి న్యూరాలిజిస్ట్ డాక్టర్ సుధీర్ కుమార్ వెల్లడించారు.

డాక్టర్ సుధీర్ కుమార్ ఏం చెప్పాడంటే...40 ఏళ్ల మహిళ పొద్దున్నే లేచిన వెంటనే 4 లీటర్ల నీళ్లు తాగింది. నిద్రలేచిన తర్వాత అధికంగా నీరు తాగడం వల్ల శరీరంలోని వ్యర్థాలు మొత్తం తొలగిపోతాయని.. ఆరోగ్యంగా ఉంటుందనే నమ్మకంతో ఆమె ఇలా చేసింది. ఎక్కువ నీళ్లు తాగడ వల్ల ఆ మహిళ తలనొప్పి,వికారం, వాంతులతో ఇబ్బంది పడింది. వెంటనే ఆమె మూర్ఛతో స్పృహ కొల్పోయింది. ఘటన అనంతరం కుటుంబ సభ్యులు ఆమెను ఆస్పత్రికి తరలించారు. ఆమె నీటి మత్తున బారిన పడిందని..అంటే వాటర్ పాయిజనింగ్ బారినపడినట్లు రుజువైందని డాక్టర్ సుధీర్ తెలిపారు

**హైపోనట్రేమియా నిర్థారణ**

అధికంగా నీరు తాగడం వల్ల మహిళకు హైపోనాట్రేమియా (రక్తంలో సోడియం స్థాయిలు తక్కువగా ఉండటం) ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఆమె సీరమ్ సోడియం స్థాయి 110 mmol/L అని టెస్టుల్లో తేలింది. ఇది సాధారణ పరిధి 135-145 mmol/L కంటే చాలా తక్కువగా ఉంది.24 గంటల్లోనే ఆమె మానసిక స్థితి సాధారణ స్థితికి వచ్చినప్పటికీ ఆమెను 4వ రోజు ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేశారు.

ఉదయం అధికంగా నీరు తీసుకోవడం వల్ల శరీరం డిటాక్సిఫై అవుతుందనే అపోహను డాక్టర్ తోసిపుచ్చారు. మూత్రపిండాలు సహజంగా మూత్రం ద్వారా శరీరాన్ని టాక్సిన్స్ క్లియర్ చేస్తాయి కాబట్టి ఉదయాన్నే ఎక్కువగా నీరు తీసుకోవడం అనవసరమని డాక్టర్ చెప్పారు

సూచనలు, సలహాలు

1. ఉదయం పూట అధికంగా నీరు తీసుకోవడం అవసరం లేదు. మూత్రపిండాలు సహజంగా మూత్రం ద్వారా శరీరాన్ని "టాక్సిన్స్" క్లియర్ చేస్తాయి. సాధారణ ఆర్ద్రీకరణ స్థితి మాత్రమే అవసరం.
2. రోజుకు దాదాపు 2.5 నుండి 3.5 లీటర్ల నీటిని అంటే ఒకేసారి కాకుండ రోజంతా తాగాలి. రోజువారీ నీటి అవసరాలలో దాదాపు 20 శాతం ఆహారం (ముఖ్యంగా పండ్లు), ఇతర పానీయాల (పాలు, టీ, రసం మొదలైనవి) నుండి కూడా వస్తుంది.
3. శరీరానికి నీటి శాతం ఎంత తీసుకోవాలనేది వయసు, ఆడ, మగ, టెంపరేచర్ ,వ్యాయామం, ఏవైనా అనారోగ్యాలను బట్టి మారుతాయి.
4. ఆరోగ్యకరమైన కిడ్నీలు అదనపు నీటిని తీసుకోవడాన్ని తట్టుకోగలిగినప్పటికీ, గరిష్ట పరిమితి ఉంది. గంటకు 1.5 లీటర్ల కంటే ఎక్కువ లేదా అంతకంటే ఎక్కువ నీటిని తీసుకోవడం వల్ల నీటి మత్తు ఏర్పడుతుంది.
5. నీటి మత్తు కారణంగా తీవ్రమైన హైపోనాట్రేమియా వస్తుంది. వెంటనే గుర్తించడం వల్ల ప్రాణాల ముప్పు తగ్గించవచ్చు.

# 3 గంటలకు పైగా అల్లు అర్జున్ విచారణ... ఎవరితోనూ మాట్లాడకుండా వెళ్లిపోయిన నటుడు

**హైదరాబాద్ పెన్ పవర్:**సినీ నటుడు అల్లు అర్జున్ విచారణ పూర్తయింది. చిక్కడపల్లి పోలీసులు దాదాపు మూడున్నర గంటల పాటు ఆయనను విచారించారు. విచారణ తర్వాత చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ నుంచి వెళ్లిపోయారు. అల్లు అర్జున్ ఎవరితోనూ మాట్లాడకుండా కారు ఎక్కి వెళ్లిపోయారు. విచారణ ముగిశాక అల్లు అర్జున్ ను పోలీసులు కట్టుదిట్టమైన భద్రత మధ్య ఆయన ఇంటికి తీసుకువెళ్లారు.విచారణ కోసం ఈరోజు ఉదయం పదకొండు గంటలకు అల్లు అర్జున్ చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. న్యాయవాది అశోక్ రెడ్డి సమక్షంలో పోలీసులు అతనిపై ప్రశ్నల వర్షం కురిపించారు. అల్లు అర్జున్ స్టేట్‌మెంట్‌ను పోలీసులు రికార్డ్ చేశారు. సెంట్రల్ జోన్ డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ ఆధ్వర్యంలో అల్లు అర్జున్‌ను విచారించారు. ఏసీపీ రమేశ్, ఇన్‌స్పెక్టర్ రాజునాయక్, న్యాయవాదులు విచారణలో ఉన్నారు. అల్లు అర్జున్‌ను 50 వరకు ప్రశ్నలు అడిగినట్లుగా తెలుస్తోంది. పలు ప్రశ్నలకు ఆయన మౌనం వహించారు.

**ప్రధాన నిందితుడు ఆంటోనీ అరెస్ట్**






సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు అల్లు అర్జున్ బౌన్సర్ ఆంటోనీయే ప్రధాన కారణమని పోలీసులు గుర్తించారు. అతనిని అరెస్ట్ చేసిన పోలీసులు సీన్ రీకన్‌స్ట్రక్షన్ కోసం అతనిని థియేటర్ వద్దకు తీసుకు వెళ్లనున్నారు. ఈవెంట్లలో బౌన్సర్లకు ఆర్గనైజర్‌గా ఆంటోనీ వ్యవహరిస్తున్నట్లు గుర్తించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్ ఏ11 నిందితుడిగా ఉన్నారు. అతను మధ్యంతర బెయిల్‌పై బయట ఉన్నారు.